బెజవాడలో మళ్లీ రెచ్చిపోయిన రౌడీషీటర్లు

- బార్‌లో తప్పతాగి బీర్ బాటిల్‌తో యువకులపై దాడి
- కేసు రాజీ చేసేందుకు రాజకీయ నేతల ప్రయత్నాలు

విజయవాడ,జనవరి17,(ప్రభాతవార్తప్రతినిధి): విజయవాడ నగరంలో రౌడీ షీటర్లు అగడాలు రోజురోజుకీ శృతిమించుతున్నాయి. బజారి లైన్స్‌లో లోకంలను రౌడీ షీటర్లు బార్ తో హల్చల్ చేసి కొందరిని గాయపరిచిన విషయం మరువక ముందే.. కేసారీతోపాటు మళ్లీరు బార్ లో మరో రౌడీషీటర్లు మరో అగడాలు వెలుగులోకి వచ్చాయి. బార్ లో అందరూ మాస్కులుధరించి బీర్ బాటిల్ తో ఒ వ్యక్తి తలపై దాడి చేసి గాయపరిచిన దృశ్యాలు నగరవాసులను కలవరపెడుతున్నాయి. ఈ దాడి ఘటన సీసీ ఫుటేజీ ప్రసుతం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది.దీంతో పోలీసులు అప్రమత్తమై కేసు నమోదు చేసారు. వివరాలోకి వెళితే.. కేసారీశ్వరపేట ఎస్సార్డీ ప్రాంతానికి చెందిన మోహన్ కుమార్ & పార్టీలో ఆఫీసులో పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. తమిల 15వ తేదీ గురువారం (సంక్రాంతి పండగ రోజు) నాడు అదే ప్రాంతంలోని ప్రభాస్ కాలేజీ వద్ద మారుతి బార్ అండ్ రెస్టారెంట్ కు పార్టీలో తీసుకువేందుకు వెళ్లారు. కౌంటర్ లో పార్టీలో తీసుకుంటుండగా.. అయోధ్య నగర్ కు చెందిన రాము, సాల్మన్ అనే వ్యక్తులు మోహన్ పై దాడికి దిగారు. ముందుగా సాల్మన్ తన చేతుల్లో ఉన్న బీరు బాటిల్ తో మోహన్ తలపై బలంగా కొట్టాడు. ఈ దాడి ఘటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై సైతం రాము , సాల్మన్ లు దాడి చేశారు. అనంతరం మోహన్ పై జరుపుకు బీర్ సీసాలు, చేతులతో తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటనలో మోహన్ తలపై తీవ్ర గాయాలయ్యాయి. దెబి నుంచి తీవ్రంగా రక్తస్రావం అయింది. ప్రస్తుతం అతను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై బాధితుడు అజిత్ సింగ్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఇది ఎలా ఉందంగా.., నిందితులు రాము, సాల్మన్ లపై గతంలో నగరంలోని అనేక పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదయ్యాయి. అందరూ మాస్కులుంటగానే బహిరంగంగా మీరు దేనిన దాడి ఆ ప్రాంతవాసులను తీవ్రంగా కలవరపెట్టాయి. గతంలోనూ ఇదే మారిదిగా నిందితులిద్దరూ అనేక మందిపై దాడి చేసినట్లు స్థానికులు చెప్పారు. కౌంటర్ లో పార్టీలో తీసుకుంటుండగా.. దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొందరు నాయకులు ఈ కేసులో రాజీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

'చేయి పీడని చెలిమి" నవల రచయిత్రి సాయిజ్యోతితో మంత్రి నారా లోకేశ్

సొంతకితతతో వైకల్యాన్ని జయించిన రచయిత్రి..'చేయి పీడని చెలిమి' నవలను ఆవిష్కరించిన మంత్రి లోకేశ్

- వాయిస్ ఇన్‌పుట్ టెక్నాలజీతో పుస్తకాలు రాస్తున్న సాయిజ్యోతి

విజయవాడ,జనవరి17,(ప్రభాతవార్తప్రతినిధి): అత్మవిశ్వాసం మొదలు ఊరిలో వైకల్యం తల వంచక తప్పదని నిరూపించారు రచయిత్రి రింత "త్రిలి సాయిజ్యోతి. అరవాన్నిస్తు జయించి, రచ యుత్రిగా మారారు సాయిజ్యోతి తన భావాలను ఆసక్తిక సారంగితతో అంచి బువ్వనిని, "చేయి పీడని చెలిమి" అనే నవలను రచించారు. ఈ నవలను రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఇండక్షలోనే తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సాయి జ్యోతి తన కుటుంబ సభ్యులతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయి జ్యోతి అసాధారణ ప్రతిభను, ఆమె కృషిని మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు. మంగళగిరి 26వ వార్డుకు చెందిన సాయిజ్యోతి, పుట్టుకతో వచ్చిన అంధత్వంతో సవాళ్లను కుంగిపోకుండా, మొబైల్ ఫోన్‌లోని వాయిస్ ఇన్ పుట్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తనలోని సృజన నాణ్యతకు అక్షర రూపం ఇస్తున్నారు. "బైత్రిక్ అనే కలం పేరుతో ఆమె ఇప్పటికే "కవితాంజలి" అనే కవితా సంపుటిని, "మందుతాకిన స్వేచ్ఛ, "ఎదను అతన్ను వంటి నవలను పాఠకులకు అందించారు. కేవలం కళ్ళతో కథలే కాకుండా, సామాజిక స్పృహ కలిగించే అనేక కథలను కూడా ఆమె రచించారు. ప్రస్తుతం ఆమె మాతృత్వ హైస్కూల్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఒకవైపు ఉద్యోగం చేస్తూనే, మరోవైపు తనలోని రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. కఠోర వైకల్యాన్ని సంకల్ప బలంతో అధిగమించి, తన ప్రతిభతో యువతరానికి సాయిజ్యోతి స్ఫూర్తిగా నిలిచారు.

నంద్యాల ఎన్జీఓ కాలనీలో విషాదం

ఇద్దరు పిల్లలను చంపి.. ఉరివేసుకొని తల్లి ఆత్మహత్య

నంద్యాల జనవరి 17,(ప్రభాతవార్తప్రతినిధి) నం ద్యాల పట్టణంలోని యస్జీఓ కాలనీలో లలితా నగరులో కొనారం విషారం రోజు చేసుకుంది.. తల్లి తన ఇద్దరు పిల్లలను చంపి.. తాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.. మృతులను మల్లిత 26, ఖుషిన్ పాయి 2 గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక లలిత నగర్ కు చెందిన ఉదయ్ కిరణ్‌కు.. ఎన్నో కాలంగా చెందిన మల్లితతో ఎదేళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ఇద్దరు పిల్లలు.. కొన్నేళ్ల నుంచి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. నిన్న రాత్రి కూడా గొడవ జరిగినట్లు సమాచారం. అనంతరం పిల్లలను తీసుకొని గదిలోకి వెళ్లి.. మల్లిత తలుపు వేసుకుంది. తర్వాత పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకుంది. ఉదయం గది తలుపులు బద్దలు కొట్టి చూడగా.. ముగ్గురు విగత జీవులుగా పడి ఉన్నారు. కొడుకులిరితో ఉన్న ముగ్గురిని కుటుంబ సభ్యులు ప్రభుత్వాస్పత్రికి తరలించగా, కొంచుకోక మృతి చెందారు. అయితేతన ఆత్మహత్యలపై పలుఅనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు చిన్న పిల్లలను చివేయాలి ఇవ్వి అమె తనువు చాలిస్తుందనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. భర్త, అదనపుకురితో తల్లి, పిల్లలను రంపేరంటూ ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను చంపేసి గుండెపోటుగా చిత్రీకరించిన భర్త..

9 నెలల తర్వాత కాల్ రికార్డులు ద్వారా పట్టుకున్న పోలీసులు

విజయవాడ,జనవరి 17,(ప్రభాతవార్తప్రతినిధి): ఓ వ్యక్తి ప్రియురాలితో కలిసి తన భార్యను అత్యంత దారుణంగా మట్టుపెట్టిన ఓ భర్త వ్యక్తిరం పోలీ సంధానాలు రికార్డింగ్ ద్వారా తొమ్మిది నెలల తర్వాత వెలుగులోకి వచ్చింది. కృష్ణా జిల్లా పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలంకికి చెందిన మజ్జాపల్లి ప్రసాద్ దొరకి, రేణుదేవి (46) భార్యాభర్తలు. వారి కుమారుడు నోయల్ లండన్‌లో చదువు కుంటున్నాడు. కుమార్తె తేజశ్రీ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. రేణుదేవికి ఇంటికి దూరపు అనే బ్యూటీషియన్ తరచూ వచ్చేది. ఈ క్రమంలో ప్రసాద్ దొరకికి అమెతో పరిచయం ఏర్పడింది. అది కాస్తా అక్రమ సంబంధానికి దారి తీసింది. ఈ విషయాన్ని గుర్తించిన రేణుదేవి తరచూ భర్తతో గొడవపడేది. దీంతో ప్రసాద్, రూపాని అమె అడ్డు తొలగించుకోవాలని భావించారు. ఈ నేపథ్యంలో గతేడాది మే 18న రాత్రి రేణుదేవి అజ్మీరులో గుండెపోటుతో మృతి చెందినట్లు ప్రసాద్‌దొరకి అందరికీ నమ్మించారు. తల్లి మృతి చెందడంతో కుమారుడు నోయల్ లండన్ నుంచి వచ్చాడు. తండ్రి ప్రవర్తనలో మార్పు గమనించిన నోయల్, అతడు నిఘాన్ను నమయంలో ఫోన్ తీసుకొని పరిశీలించాడు. తన తల్లిని ఎలా చంపారన్న విషయంపై తండ్రి ప్రసాద్ దొరకి, అతని ప్రియురాలు రూపాని ల సంభాషణలు ఫోన్లో రికార్డ్ అయినట్లు గుర్తించాడు. పండ్ర రసంలో మత్తు మాత్రలు కలిపి వచ్చి, తల్లిని చిందులో మభార్యి నోళ్ళి ఊపిరాడకుండా చేసి చంపాలని ప్రణాళిక వేసుకున్నట్లు తేలింది. దీంతో ఈ నెల 7న పోలీసులకు ఫిర్యాదు చేసి నిందితుల ఫోన్ సంభాషణల ఆధారాలను అందజేశాడు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. దీంతో వారిని అదనపు జేసీ రమాదేవి తరలించారు. ఏ తప్పు చేసినా కాస్త అలస్యమైనా పరిపాలం లను చాకిరీ చేస్తుంది. వాళ్ళ నిందితులుగా ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుంది.

కాని పిల్లల పరిస్థితి అగమ్యగోచరమవుతుంది. ఈ క్రమంలో కుటుంబాలు దిక్కూ దిక్కూ లేకుండా అనాథలుగా మారుతున్నారు. ఇలా మర్డర్లు చేసి జీవితాన్ని నిలికి చేసుకుంటున్నారు.

సిఎం చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రగతిని తాకట్టుపెడుతున్నారు

- వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్

విజయవాడ,జనవరి 17,(ప్రభాతవార్తప్రతినిధి): టీడీపీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర ఏ గిప్పు తీసుకుని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను రంధ్రబాబు పక్కనపెట్టారో ప్రజలకు సమాధా రేయాలని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎర్రాబు దేవన (ఇన్ మీట్ లో మాట్లాడుతూ.. సీఎం రంధ్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రగతిని తాకట్టుపెట్టడం అలవాటుగా మార్చుకున్నారని ఆరోపిం వ్యక్తం చేశారు.పోలవరం ప్రాజెక్టును రంధ్రబాబు ఏటీఎంలా మార్చుకున్నారని సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోడీనే చెప్పారన్నారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయి.. చచ్చి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నా హక్కులు వదలిపుకుని రంధ్రబాబు విజయవాడకు పారిపోయి వచ్చారని తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు ఆ కేసు నుంచి బయటపడటం కోసం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో కుమ్మక్కై రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపేశారని ఆరోపించారు. చేశారు. ప్రైజన్ జగన్ కి మంచి పేరు రావడం ఓర్వలేకనే రంధ్రబాబు రాయలసీమ లిఫ్టును పనుగా పెట్టడానికి కూడా వెనుకాడలు లేదని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అన్యాయాలు గురించి ప్రశ్నించినందుకే తమపై అక్రమంగా కేసు నమోదు చేసి, వారెంట్ జారీ చేశారని పేర్కొన్నారు.

వైసీపీ నేత దేవేంద్ర ఎదాదిన్నర గడిచినా ఇంకనరకు వృత్తిదోహాన్ని గుర్తించి నిందితులను శిక్షి ంచలేని కూటమి ప్రభుత్వం.. అన్యాయాలను ప్రశ్నిస్తున్న వైయస్సార్సీపీ నాయకులపై మాత్రం అక్రమ కేసులు పెట్టి భయపెడుతూ గొంతులను నొక్కాలని చూస్తుందని

అల్లంతదూరం నుండే ఏడుకొండలవాని దర్శనం - సామాన్యభక్తుల అసహనం

తిరుమల,జనవరి 17,(ప్రభాతవార్తప్రతినిధి): సాధారణరోజుల్లోనూ ఆదివారమొస్తుందనగానే దర్శనాలకి తిరుమలకు లక్షమంది వరకు వస్తున్న భక్తులు.....గంటకు 4,500మంది వరకు భక్తులకు మహాద్వారంలో ఆలయంలోపల ఆరుమాడవీధులలోనే 70వేలమంది వరకు భక్తులకు అనుమతించి అల్లంతదూరం నుండే ఇష్టదైవం వేంకటేశునికి దర్శించుకునేలా చూస్తున్నారు. వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండి వెలుపల కిలోమీటర్లు దూరం లైన్లు విస్తరిస్తుండటంతో మనోభావం తప్పనిసరి లేదిక ఆరోపాలు వారిన. తిరుమలకు వస్తున్న ఆశేష సంఖ్య భక్తులకు వీలైనంత వరకు సంతోషకరమైన దర్శనం చేయించాలనేది ప్రస్తుత టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ రిచుమాబిళ్ళ వెంకయ్యచౌదరి ఆలోచన. మరి వీరి బ్రేక్ దర్శనాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తు ఉదయం 5.30గంటల నుండి 8.30-గంటలు వరకు సిరాలంతగా అనుమతినిస్తున్నారు. సామాన్యభక్తులు మాత్రం గంటలుగంటలు క్యూలైన్లలో నిలబడినిలబడి కమలుతున్నా తమను జనరిజులు వస్తే స్వామిని చూసుకుని వెంపుతున్నారనే అసహనం వ్యక్తమవుతోంది. ఆనందనిలయంలో కులశేఖరపడి గడపకు ముందు నిలబడి దివ్యదుగశశరూపంలో భక్తులను ఆకర్షిస్తున్న ఇష్టదైవాన్ని మరింత దగ్గరగా దర్శించుకోవాలని ప్రతి భక్తుడు తపిస్తూనుంటారు. ఉదయంనే 3గంటలకు అలయంలో జరిగే సుప్రభాతానే, అర్చన,తోమాల సేవలతోపాటు ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణిబ్రేక్ దర్శనాలు మాత్రమే ప్రస్తుతం టిటిడి అధికారులు ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణిబ్రేక్ దర్శనాలు మాత్రమే ప్రస్తుతం టిటిడి అధికారులు కులశేఖరపడివరకు అనుమతినిస్తు సంతృప్తికర దర్శనం చేయిస్తున్నారు.సిఫారసు లేఖలపై వస్తున్న బ్రేక్ దర్శనాల భక్తులను రామలవారిమేడ వరకే అనుమతించి పంపేస్తున్నారు. దళారులకు క్రిందట రోజుకు 50వేలమంది 60వేలమంది వరకు వచ్చే భక్తుల సంఖ్య జబీలల కాలంలో లక్షకు చేరింది. సరాసరి రోజువారీగా 80వేలమంది వరకు మాత్రమే ఇ శ్రీవారి దర్శనం మహాలఘుమోగే చేయిస్తున్నారు. ఈసంఖ్యను మరింత పెంచి రోజుకు 90వేలమందిపైబారిలను సంచి లక్షమంది వరకు భక్తులకు దర్శనం చేయించాలనే ఆలోచన అధికారుల్లో ఉంది. రోజువారీగా అర్జితసేవలు, ఆన్‌లైన్ దర్శనాలు, వైర్చువల్‌దర్శనరర్శనం ఇలా రకరకాల దర్శనాల భక్తులు కిలోమీటర్లపొడవు క్యూలైన్లలో గంటలు తరబడి నిలిగాలు కాని మన్తున్న కేవలం అలయంలోపల ఆరుమాడవీధుల వరకే అనుమతించి అల్లంతదూరంనుండే ఇష్టదైవాన్ని దర్శించుకునేలా చేస్తున్నారు.

మంత్రి 'కొండపల్లి' ఇంట పండగ సందడి

విజయనగరం, జనవరి 17 ప్రభాత వార్త ప్రతినిధి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇంట పండగ సందడి నెలకొంది. కనుమ పండుగను నేం దర్శించి కుటుంబ సభ్యులంతా ఒకే చోట కలిసి సందడి చేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా గంట్యాడలోని ఇంటికి రాగా ఆయన దిద్దాన్న, మాజీ జాపనవజ్జుడు దాస్రోజ్ కే.పి. నాయుడు కూడా వచ్చారు. వీరితో పాటు మంత్రి తాత, మాజీ ఎంపీ, జిల్లా పరిషత్ మాజీ వైస్ఛైర్మన్ కొండపల్లి పైడితల్లి కుటుంబ సభ్యులందరు హాజర్లై పండుగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఆయన సతీమణి లక్ష్మి సింధు తమ బంధువులతో కలిసి తాటిపూడి రిజర్వాయర్‌లో చేపల కూరు చేశారు. పెరిసి, కొండపల్లి కుటుంబం అంతా ఆప్యాయంగా వాతావరణంలో ఉల్లాసంగా... ఉత్సాహంగా గడిపారు. ఉమ్మడి కుటుంబవ్యవస్థ అంతరించి, ఎవరికీ వారే చిన్న చిన్న కుటుంబాలుగా అవతరించి జీవిస్తున్న నేటి తరంలో కొండపల్లి పైడితల్లి నాముడు వారసులందరు కలిసి పండగ జరుపుకోవటం విశేషమే.

ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లను కూటమి ప్రభుత్వం నట్టేట ముంచింది : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య

విజయవాడ,జనవరి17,(ప్రభాతవార్తప్రతినిధి): ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం నమ్మించి నట్టేట ముంచిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈ మేరకు ఈశ్వరయ్య ఒక ప్రకటన విడుదల చేస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి పిఆర్సి అమలు, మధ్యంతర భృతి, బాకీలో రావాల్సిన ఆర్థిక బకాయిలు చెల్లించడంలో పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని పేర్కొన్నారు. ఈ సంక్రాంతికైనా డిఎ, బిఆర్, పిఆర్సి పై ప్రభుత్వం ప్రకటన చేస్తోందని ఉద్యోగులు ఎంతో ఆశగా ఎదురు చూసి భంగపాటుకు గురయ్యారని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఎన్నికల ముందు ఒక రకంగా, అధికారం చేపట్టిన అనంతరం మరో రకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. 2018లో చేయాల్సిన పిఆర్సిని ఇప్పటికీ ఎర్పాటు చేయలేదన్నారు. జిఎంఎఫ్, హైస్కూల్ కర్టుల సీఎంఆర్సి మెంట్, పెన్షనర్లకు రిలైన్మెంట్ బెనిఫిట్ స్కీము సంబంధించి దాదాపు రూ.35 వేల కోట్లు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సీపిఎస్ విధానాన్ని పునఃసమీక్షి ంచి అమోదయోగ్యమైన పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై అత్యంతరం వ్యక్తం చేశారు.

శనివారం ఒక్కరోజు ఆఫ్‌లైన్‌లో అంగప్రదక్షిణ టోకెన్లు ఇస్తాంచండి!

- మంత్రి లోకేశ్ దృష్టికి టిటిడి సమస్య

తిరుమల,జనవరి 17 ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి,తిరుమల స్థానికుల కొరకాం దేవుడామాను అంగప్రదక్షణ టోకెన్లు విషయం ఎట్టకేలకు తిరుపతివాసీ, రాష్ట్రమంత్రి నారాలోకేశ్ దృష్టకు వెళ్ళింది. నాలుగురోజులు సొంతూరు నారావారి పల్లెకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడు, తనయుడు ,మంత్రి లోకేశ్‌లను తిరుపతివాసులు కలసి అంగప్రదక్షణ సమస్యను విన్నవించారు.అనాదిగా వస్తున్న ప్రతికొరకాం దేవుడామామను స్థానికులు అంగప్రదక్షణలో దర్శనం తమకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆ ఒక్కరోజు ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీచేయాలనని కోరారు. గతంలో అంగప్రదక్షణకు రోజువారీగా ఆఫ్‌లైన్‌లో జారీచేసే 750 అంగప్రదక్షణ టోకెన్లను మూడేళ్ళనుండి టిటిడి ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తోంది. ఈ టోకెన్లు అందుకున్న వారాలవారు భక్తులు అంగప్రదక్షణకు రాదంలేదు. అయితే ఆన్‌లైన్‌లో విడుదల చేసిన స్థానికుల కోసం గతంలోని టిటిడి దర్శనకర్తలందర్భు వైస్సార్సి , టిటిడి అధికారులు ఒక్కరోజారం రోజువారీగా 250 టోకెన్లు ఆఫ్‌లైన్‌లో విడుదల చేస్తున్న విషయం వివరిచి. కాగా శ్రీవారి దర్శన టిక్కెట్లు పూర్తిగా ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ఎన్ఆర్ టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

ఆన్‌లైన్‌లో రేపు ఏప్రిల్ నెల ఆర్జితసేవల టిక్కెట్లు విడుదల

తిరుమల,జనవరి 17,(ప్రభాతవార్తప్రతినిధి): అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న ఏప్రిల్‌నెల కోటా ఆన్‌లైన్ టిక్కెట్లు శనివారం 19వతేదీ సోమవారం (రేపు)విడుదల చేయనుంది. 19వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసేరా టిటిడి ఐటి విభాగం ఎర్పాటుచేసింది. ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 21వతేదీ బుధవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 21వతేదీ నుండి 23వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు ఆన్‌లైన్‌ద్వారా టిక్కెట్లు మంజూరు పత్రాలు. టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి టిక్కెట్లు ఆందుకోవచ్చు. ఇవి అర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, అర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవల టిక్కెట్లు 22వ మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదలవుతాయి. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేయనున్నారు. రోజువారీగా శుద్ధదశమి తప్పనిసరి 750 టోకెన్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నట్లు టిటిడి ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తోంది. ఈ టోకెన్లు అందుకున్న వారాలవారు భక్తులు అంగప్రదక్షణకు రాదంలేదు. అయితే ఆన్‌లైన్‌లో విడుదల చేసిన స్థానికుల కోసం గతంలోని టిటిడి దర్శనకర్తలందర్భు వైస్సార్సి , టిటిడి అధికారులు ఒక్కరోజారం రోజువారీగా 250 టోకెన్లు ఆఫ్‌లైన్‌లో విడుదల చేస్తున్నట్లు తిరుపతి,తిరుమల,రేణిగుంటప్రాంతాలకు తిరుమలలోని జెఇఒ కార్యాలయంలో అందజేసారు. వారావారు స్థానిక భక్తులు బస్తీకి అంగప్రదక్షణ చేసే తమ మొక్కుబడి చెల్లించుకుంటారనే అభిప్రాయం వ్యక్తం చేసారు. అయితే ఆ ఒక్కరోజు కొరకాం అంగప్రదక్షణ టోకెన్లు కూడా గత ఏడాదిగా ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తుండటంతో స్థానికులు అయోకోలో పరిస్థితితో అంతర్మథనం పెందుకున్నారు.గతంలో కొరకారోజు 250 టోకెన్లను మాత్రం లక్కీడిప్‌కు టిటిడి అధికారులు మార్చుకోలేరు. కాని ఈ విధానంలో గందరగోళంగా మారడంతో మళ్ళీ ఆన్‌లైన్‌లోనే ఉంచేశారు. ఇప్పటికే ఈ అంశంపై స్థానికులు టిటిడి అధికారులను కలసి విజ్ఞప్తి చేశారు.అయినా ఫలితం లేకపోయింది.

తిరుమల సమాచారం

25న రథసప్తమి వేడుకలు

- ఒకరోజు సప్తవాహనాలపై శ్రీవారి కటాక్షం
-24నుండి 26వరకు సర్వదర్శన టైమ్‌స్లాట్ రద్దు



తిరుమల,జనవరి 17,(ప్రభాతవార్తప్రతినిధి): మాఘమాసం సప్తమితిథి తమిల 25వతేదీ ఆదివారం సూర్యజయంతి (రథసప్తమి) వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడు వాహనాలపై ఏడుకొండలస్వామి అలయ మాడవీధులలో ఊరేగనున్నారు. ఆరోజు అలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేకదర్శనాలతోపాటు వర్చువర్సల టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిటి రద్దుచేసింది. భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా అనుమతింది దర్శనం కల్పించనున్నారు.రథసప్తమి పర్వదినం ఎర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై టిటిటి అధికారులు సమీక్షించారు. పర్వదేవతిస్తున్నారు. అలయం ముందు, మాడవీధులో గ్యాలరీలు, జర్నల్‌షెడ్లను ఎర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అల్పాహారం, తాగునీరు, టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిటి ఉద్యోగులను సమాయత్తం చేస్తున్నారు. అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఎర్పాటుచేస్తున్నారు. ఆ రోజు భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు రద్దితి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాడవీధులలో అదనపుషెడ్లు ప్రాంతాల్లో అదనపు ఎర్పాట్లు చేశారు. ఆదివారం అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సుదర్శనాలు,బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. 24వతేదీ నుండి 26వరకు తిరుపతిలోని కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేశారు.

అర్ధబ్రహ్మోత్సవానికి ముందస్తు జాగ్రత్తలు

- సమన్వయంతో మెరుగైన భద్రత

తిరుమల,జనవరి 17,(ప్రభాతవార్తప్రతినిధి): రామున్న ఆదివారం 25వతేదీ రథసప్తమి వర్వదినం సందర్భంగా అర్థబ్రహ్మోత్సవం వేడుకలు తిరుమలలో జరగ నున్నాయి. మలయప్ప స్వామి ఏడు వాహనాలపై ఊరేగ నున్నారు. రెండు లక్షలమందికిపైగా భక్తులు తరలివస్తారని అందరూనే తదనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టిటిప్ర ఏర్పాట్లపై ఇప్పటికే టిటిటి అదనపు ఇఒ రిచుమాబిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకా సుబ్బారాయుడు ,టిటిటి సిపిఆర్ఓ మురళీకృష్ణ దీకాసిర్షేలు చేశారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఎక్కువ ఎదురాడే ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు ,విస్తృతస్థాయిలో సౌకర్యాలు కల్పిస్తున్నారు.మాడవీధులో గ్యాలరీలో పోలీసులు, శ్రీవారిసేవకులు, ఎస్ఎంఎఫ్, ఆర్జితసేవ, విజిలెన్స్ బలగాలు భద్రతావరంగా, సేవలకు సిద్ధం చేస్తున్నారు. అలయం ముందు, మాడవీధులో గ్యాలరీలు, జర్నల్‌షెడ్లను ఏర్పాటుచేసే పనులు జోరుగా సాగుతున్నాయి.

ఆన్‌లైన్‌లో రేపు ఏప్రిల్ నెల ఆర్జితసేవల టిక్కెట్లు విడుదల

తిరుమల,జనవరి 17,(ప్రభాతవార్తప్రతినిధి): అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న ఏప్రిల్‌నెల కోటా ఆన్‌లైన్ టిక్కెట్లు శనివారం 19వతేదీ సోమవారం (రేపు)విడుదల చేయనుంది. 19వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసేరా టిటిటి ఐటి విభాగం ఎర్పాట్లుచేసింది. ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్